గొల్లపూడి కాలమ్

# చెలియలికట్ట

మూడేళ్ళక్రిందట తీసిన జనాభా లెక్కల ప్రకారం హిందూదేశంలో హిందువుల సంఖ్య తగ్గిపోతోందట. హిందూదేశంలో ముస్లింల సంఖ్య పెరిగిపోతోందట. ఇందుకు నాకెటువంటి ఆశ్చర్యమూ కలగడంలేదు. వ్యక్తిగతమయిన మంచికి మనవాళ్ళు శాస్త్రాన్ని పాటిస్తారు. వ్యవస్థాగతమయిన మంచికి ముస్లింలు మతాన్ని పాటిస్తారు. కాని శాస్త్రం ఎప్పటికప్పుడు మతాన్ని update చెయ్యాలనిఇద్దరూ నమ్మరు. నమ్మడానికి మనవళ్ళకి మతంగురించి ఎంత తెలుసని! 'అన్నీ మన వేదాల్లోనే ఉన్నాయష!' అన్న వెక్కిరింపు మన స్టేటస్ సింబల్. పైగా 'మతాతీత'మైన దృక్పథం మనం ఆరాధించే 'తొడుగు'. ఇలా చెప్తున్నప్పుడు నేను తీవ్రవాదినని ఎవరూ భయపడనక్కరలేదు. నా 'అజ్ఞానమూ'(మతం పట్ల) మిగతావారితో పోటీ పడే స్థాయిలోనే వుంది!

ఇంత పెద్ద విషయాల్ని కాస్సేపు వదిలేస్తే–ముస్లిం దేశాలలో నాకు గొప్పగా నచ్చిన విషయాలు రెండు  ఉన్నాయి. ఎవరయినా ఎంతమందినయినా పెళ్ళి చేసుకొనే వెసులుబాటు. ఆక్కరలేనప్పుడు ఫోనులోనయినా 'తలాక్' చెప్పి వదిలించుకొనే సౌకర్యం.

ఇదే వారసత్వాన్ని ఆఫ్రికాలో స్వాజీలాండ్ దేశపు రాజుగారు(ఇంకా రాజులున్నారా!–బ్రిటిష్ వారిని అడగండి.జపాన్ వారిని ఆడగండి.బహ్రైన్ ని ఆడగండి. బ్రూనైని ఆడగండి.)13వ పెళ్ళాన్ని మొన్ననే ఎంపిక చేసుకొన్నాడు. స్వాజీలాండ్ ఆఫ్రికాలో ఆతి చిన్న కొండ రాజ్యం. దాని రాజుగారు ఎమ్‌స్వాతికి 36 సంవత్సరాలు. ఆయనకి ఆందరు రాజుల్లాగే విలాసాలన్నా,విచ్చలవిడి ఖర్చులన్నా చాలా యిష్టం.

మొన్న యిరవైవేల మంది కన్నెపిల్లలు వార్షికంగా ఆయన ముందు జరిపే జానపద నృత్యంలో పాల్గొన్నారు. ప్రతి కన్నెపిల్లకీ రాజు కంట పడాలనే యావ. ఆందరిలోకీ 16 యేళ్ళ ఆమ్మాయి 'అందాల రాణీ'గా ఎన్నికయింది. ఆ ఆమ్మాయి మీద రాజుగారి కన్ను పడింది. వెంటనే ఆయన ఆవిడని తన 13వ పెళ్ళాంగా నిర్ణయించేసుకొన్నాడు. స్వాజీలాండ్‌లో ఎయిడ్స్ ముమ్మరంగా వుంది. దాదాపు 40 శాతం ఎయిడ్స్‌తో వున్న పిల్లలే వున్నారు. కనక–కాబోయే పదమూడో రాణీకి కూడా ఎయిడ్స్ పరీక్ష చేసి రాజుగారి ఆంతఃపురానికి పంపేశారు. ప్రతీ రాణీకి రాజుగారు ఒక కోట,అంతఃపురం కట్టిస్తారట.

ఈ మధ్యనే రాజుగారు 163 కోట్ల ఖర్చుతో ఓ జెట్ విమానాన్ని కొన్నారు. ఆంతర్జాతీయ ఆర్థిక సంస్థ డబు దుబారా చెయ్యవద్దని హెచ్చరించిందట. 'నా ప్రభుత్వానికి ఏ ఖర్చు ఎలా చేయాలో తెలుసు' ఆని ఆయన సమాధానం చెప్పారట.

దేశంలో ఆహారపదార్థాల కరువు ఎక్కువగా ఉంది. ఆర్థిక పరిస్థితి ఆడుక్కుతినే స్థాయిలో వుంది.

మరి మహిళా హక్కుల సంఘాలు ఏం చేస్తున్నాయి? ఈ సంఘాలకు మన దేశంలో ఉన్నంత నోరూ,శక్తీ వున్నట్టు లేదు. రాజుగారు 12 మంది పెళ్ళాలతో సరిపెట్టుకు సుఖంగా వుంటే చాలు అని ఈ సంఘాలు ఆశిస్తున్నాయి.

ఫామిలీ ప్లానింగులూ,'ఒకరు లేక ఇద్దరు చాలు' నినాదాలూ పన్నులు చెల్లించే సామాన్య ప్రజలకే గాని-పన్నుల ఆదాయంతో పదమూడు భార్యలతో పైలాపచ్చీసుగా గడిపే రాజులకుగాదు.

కాబోయే బ్రిటిష్ రాజుగారి భార్య డయానాగారు మరొకడితో తిరుగుతూ చచ్చిపోతే అది వింత కథ. రాజుగారు కొమెల్లా పార్కర్‌తో రాజప్రాసాదాల్లో విహరించడం గొప్ప వారి వినోదానికి సాక్ష్యం.

చేసుకొన్న పెళ్ళాన్ని,కన్న పిల్లల్ని పోషించలేక ఆత్మహత్యలు చేసుకొవడం-సామాన్య మానవుడి కథలు.

ఈ సమాజంలో నీతికి కూడా చెలియలికట్ట డబ్బే. కొండొకచో-అధికారం కూడా(అధికారం ఎలాగూ డబ్బుగా తర్జుమా ఆవుతుంది కనుక) మిని స్ట ర్ గారి ఉంపుడుకత్తె నలుగురూ విడ్డూరంగా చెప్పుకొనే రొమాన్స్.

అలనాడు శ్రీకృష్ణుడికి ఎనిమిదిమంది భార్యలున్నారని చదివాంగ్గని-విదురుడో,ఉద్ధవుడో రెండో పెళ్ళి చేసుకొన్నట్టు మనం చదవలేదు. మరి మన దేవుళ్ళకీ ఇద్దరేసి పెళ్ళాలున్నారు!

ఏమయినా మతంలో వున్న సుఖం తెలీని మనవాళ్ళు చాలా నష్టపోతున్నారని నాకనిపిస్తుంది. ముస్లిం సోదరుల జనాభా పెరుగుదల గురించే చెప్పుకొంటున్నాంగాని- వారి వైవాహిక జీవితం తద్వారా మరింత విస్తృతం,మార్గదర్శికం కాకపోతుందా అని నేను ఆశపడుతున్నాను.

ఈలోగా ఎమ్‌స్వాతి వంటి స్వాజీలాండ్ రాజులు చరిత్రలో ఆణిముత్యాల్లా కనిపిస్తూంటారు. ఆయనకి ఇంకా 36 యేళ్ళే కనక-రాబోయే జానపద ఉత్సవాల్లో  మరికొంతమంది రాణుల్ని ఆయన ఏరుకొంటారని స్వాజీలాండ్ మహిళా సంఘాలు సరిపెట్టుకొంటాయనడంలో నా కెటువంటి సందే హమూ లేదు.

(రచయితని www.gollapudimaruthirao.com లో కలుసుకొనవచ్చును)